ప్రజాసాధికారతే సీఎం లక్ష్యం



మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కళావతి

● ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

భామిని: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా.. ప్రజా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. భామినిలో వైఎస్సార్‌సీపీ నాయకులు రొక్కం రమేష్, పోతల మజ్జి, లోపింటి కృష్ణ, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక తేజేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గడపగడకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అందించిన నిధుల వివరాలను తెలియజేశారు. సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం భామిని కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కళావతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తోట సింహాచలం, బి.ధర్మారావు, కె.చంద్రశేఖర్, టింగ అన్నాజీ, గెల్లంకి రమేష్, ఎస్.తిరుపతి, ఎం.చలపతి, సర్పంచ్‌లు తోగరాన శ్రీను, జామి బైరాగి, ఎంపీడీఓ చంద్రరావు, తహసీల్దార్ అప్పారావు, ఏపీఓ తులసీదాస్, ఏపీఎం భవానీ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తెలిసిన సీఎం జగనన్న

భామిని: కష్టాల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించి అదుకుంటున్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని పెద్దదిమిలి ఆలయ అర్చకుని భార్య సిద్దేశ్వర జ్యోతి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేయడంతో ఆ చెక్కును ఎమ్మెల్యే కళావతి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, వైస్ ఎంపీపీ బి.ధర్మారావు, సర్పంచ్ తోగరాన శ్రీను, పార్టీ కన్వీనర్లు పి.షణ్ముఖరావు, టంకాల శ్రీను, బొడ్డేపల్లి ప్రసాద్ ఉన్నారు.



భామిని: బాధితురాలికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కళావతి, తదితరులు

● **పాలకొండ:** నగర పంచాయతీలోని 16వ వార్డుకు చెందిన ఆడంగి నరసింహమూర్తి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి లక్ష రూపాయల ఆర్థిక సాయం మంజూరైంది. ఎమ్మెల్యే కళావతి మంగళవారం బాధితురాలికి పరామర్శించి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఆమెతో పాటు కౌన్సిలర్లు కడగల రమణ, వెలమల మన్మథరావు, బాసూరు కాంతారావు, కిల్లారి మోహన్, కొడెం విజయ్‌కుమార్ ఉన్నారు.

మత్స్యకారుల జీవనోపాధికి కృషి

● జిల్లా మత్స్యశాఖ అధికారి తిరుపతయ్య

వీరఘట్టం: మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా మత్స్యశాఖ అధికారి తిరుపతయ్య అన్నారు. మండలంలోని యు.వెంకమ్మపేట వద్ద ఉన్న వెంకమ్మ చెరువులో మంగళవారం చేపపిల్లలను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకమ్మ చెరువులో 3.56 లక్షల ఫింగర్‌లింగ్ సైజ్ చేపపిల్లలను విడిచిపెట్టినట్లు చెప్పారు. వాటితో పాటు స్కాంపీ జాతికి చెందిన రెయ్యి పిల్లలను కూడా విడిచిపెట్టామన్నారు. ఈ ఏడాది పాలకొండ నియోజకవర్గంలో ఉన్న 11 మత్స్యకార కో–ఆపరేటివ్ సొసైటీల పరిధిలో ఉన్న 28 చెరువుల్లో రూ.12.50 లక్షల విలువ గల 84 లక్షల చేప పిల్లలను విడిచిపెట్టినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 11 సొసైటీలలో 1880 మంది ఎస్టీ, ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల మత్స్యకారులు సభ్యులుగా ఉండగా.. వారిలో 385 మందికి రూ.25 వేలు చొప్పున కిషాన్ క్రెడిట్ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 22 ఫిష్ ఆంధ్రా షాపులను రూ.60 లక్షల సబ్సిడీపై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఫిషరీష్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ, వీరఘట్టం ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి లీలాప్రసాదరావు, జలవనరులశాఖ అధికారులు, జనా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వెంకమ్మ చెరువులో చేపపిల్లలు విడిచిపెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

● **భామిని:** మండలంలోని పాలవలస, మనుమకొండ, బిచ్చుమానుగూడలో ఉన్న చెరువుల్లో మంగళవారం 40వేల చేపపిల్లలను విడిచిపెట్టినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. మనుమకొండ సర్పంచ్ నిమ్మల కేశవ, మాజీ జెడ్పీటీసీ నిమ్మల నిబ్బరం, బిడ్డిక తమ్మారావు చేతులమీదుగా చేపపిల్లలను చెరువులో విడిచిపెట్టారు. చేపపిల్లల పెంపకంతో మత్స్యకారులు జీవనోపాధి పొందాలని మండల మత్స్యశాఖాధికారి కె.ఆదినారాయణ అన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కురుపాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కురుపాం మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కాదా మౌళి, ప్రధాన కార్యదర్శిగా మోనింగి పృథ్వీరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పిరిడి నాగరాజు, కోశాధికారి జి.డిల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఆకుల మురళీకృష్ణ, గోటారి మనోజ్, పి.సంతోష్, సహాయ కార్యదర్శిగా చిప్పాడ గోపి, డొనక ప్రదీప్, సువ్వాన సోమేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా బరాటం చంద్రమౌళి, గొటారి వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి అంతా కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా సహాయ కార్యదర్శి నెల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు. మండలలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పుష్పశ్రీవాణిని కలిసిన కురుపాం ప్రెస్‌క్లబ్ సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

జియ్యమ్మవలస: కురుపాం మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరుకు కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు.

రైతులు ఆందోళన చెందొద్దు..

జియ్యమ్మవలస: మండలంలోని బీజేపురం, బొమ్మిక, గెడ్డతిరువాడ గ్రామ రైతులతో ఇరిగేషన్ అధికారులు మంగళవారం సమావేశం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వట్టిగెడ్డ దిగువన ఉన్న పంట పొలాలకు వారంలో మూడు రోజుల పాటు సాగునీరు అందిస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని ఇరిగేషన్ డీఈఈ ఉదయ భాస్కరరావు అన్నారు. ఎడమ కాలువ ద్వారా బొమ్మిక, జియ్యమ్మవలస పరిధిలోని పొలాలకు, కుడి కాలువ ద్వారా గెడ్డతిరువాడ, తదితర గ్రామాల్లోని పొలాలకు మూడురోజుల చొప్పున నీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ జి.వి.రఘు, రైతులు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య భద్రత

జియ్యమ్మవలస: పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని కన్నపుదొరవలస గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్యశిబిరాన్ని ఆమె పరిశీలించారు. శిబిరానికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగులతో మాట్లాడి శిబిరంలో అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. ప్రజారోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ కేవీ సీతారామయ్య, వైస్ ఎంపీపీ సంపత్‌కుమార్, ఎంపీటీసీ రవికుమార్, జెడ్పీటీసీ శశికళ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గౌరీశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి 'పల్లెకు పోదాం'

కురుపాం: మండలంలో ఈ నెల 9 నుంచి 22 వరకు 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.వి.శివరామప్ప తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మొదట విడతలో 9 సచివాలయాల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా సంక్షేమ పథకాలకు సంబంధించిన పోస్టర్లను గ్రామ సచివాలయాల వద్ద ప్రదర్శించడం, అర్హత ఉండి పథకాలు అందనివారికి గుర్తించడం జరుగుతుందన్నారు. 9న కురుపాం–2, 10న కిచ్చాడ, 14న బియ్యాలవలస, 15న రస్తాకుంటుబాయి, 16న గుజ్జువాయి, 17న పి.లేవిడి, 20న మొండెంఖల్, 21న మరిపిల్లి, 22న గొటివాడ గ్రామ సచివాలయల పరిధిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

పాలకొండరూరల్: మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఎస్ఐ బి.శివప్రసాద్ అన్నారు. పాలకొండ–సీతంపేట, వీరఘట్టం రహదారుల్లో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై అపరాధ రుసుం విధించారు. మైనర్లకు వాహనాలు నడిపేందుకు ఇవ్వొద్దని సూచించారు.

మహాసభలు విజయవంతం చేయండి

పాలకొండ రూరల్: ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకుడు అలజంగి చిన్నారావు కోరారు. పట్టణంలోని కష్పావీధిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఆర్‌బీకేల్లో కట్టెజనుము విత్తనాలు

పాలకొండ రూరల్: వరి కోతలు ఊపందుకున్న క్రమంలో తదుపరి పంటగా కట్టెజనుము వేయదలచిన రైతులు విత్తనాల కోసం లుంబూరు రైతుభరోసా కేంద్రంలో సంప్రదించాలని గ్రామీణ వ్యవసాయ సహాయకులు అమిత్‌పాడి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అపరాలు, కట్టే జనుము, జీలుగు, తదితర విత్తనాలను ప్రభుత్వం ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉంచిందన్నారు.

ఏజెన్సీలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం

● ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి



చాపరాయి జంగిడిభద్ర వద్ద భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

గుమ్మలక్ష్మీపురం: రహదారి సౌకర్యం లేని గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని తాడికొండ పంచాయతీ చాపరాయి జండిగిభద్ర నుంచి ఓడ్రుబంగి గ్రామం వరకు సుమారు 3.25 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.32 లక్షలు, ఎగువతాడికొండ నుంచి లుంబేసు పంచాయతీ దేరుగండ గ్రామానికి సుమారు 4.30 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. రహదారుల నిర్మాణానికి చాపరాయి జండిగిభద్ర, ఎగువతాడికొండ వద్ద ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మంగళవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని తాడికొండ, లుంబేసు పంచాయతీల్లోని గిరిశిఖర గ్రామాలకు బీటీరోడ్ల నిర్మాణానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుంచి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి తెలిపారు. చాపరాయి జండిగిభద్ర గ్రామంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ.. తాడికొండ పంచాయతీలో ఎగువ తాడికొండ నుంచి చాపరాయి జంగిడిభద్ర వరకు గల 3 కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణానికి రూ.2.60 కోట్లు, చాపరాయి జండిగిభద్ర రోడ్డు నుంచి అడ్డంగి జంగిడిభద్ర వరకు గల 2.20 కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణానికి రూ.2.32 కోట్లు, అడ్డంగి జంగిడి భద్ర నుంచి కప్పకల్లుకు వరకు 1.80 కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణానికి రూ.1.25 కోట్లు, చాపరాయి జండిగిభద్ర రోడ్డు నుంచి లుంబేసు పంచాయతీ వామాసి గ్రామానికి సుమారు 2.20 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.25 కోట్లు, అలాగే వామాసీ నుంచి శిఖరపాయి గ్రామానికి 2.60 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.47 కోట్లు, కురాసింగి నుంచి మూలజమ్ము వరకు 2.20 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.35 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. 15 రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించి రెండు, మూడు నెలల్లో పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం భూమిపూజ చేసి ప్రారంభించిన రోడ్డు పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని భద్రగిరి గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ డీఈఈ సింహాచలం, ఏఈ ఎస్.అప్పారావును ఆదేశించారు. తమ గ్రామాలకు రోడ్డు ఏర్పాటు కానుండటంతో ఆయా గ్రామాల గిరిజనులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంబురుక దీనమయ్య, జెడ్పీటీసీ మండంగి రాధిక, సర్పంచ్‌లు మండంగి జగ్గారావు, తోయక సీతమ్మ, ఎంపీటీసీ మండంగి గౌరమ్మ, వైస్ ఎంపీపీ నిమ్మక లక్ష్మణరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అడ్డాకుల చిన్నారావు, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ మండల కన్వీనర్ తోయక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలే కీలకం: డీఐఓ

వీరఘట్టం/పాలకొండ రూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వైద్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జగన్మోహనరావు అన్నారు. వీరఘట్టం మండలం బిటివాడ, వీరఘట్టం పీహెచ్‌సీలతో పాటు పాలకొండ మండలం అన్నవరం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలు, వైద్యాధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. నవజాత శిశువులను, ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి వారు రక్తహీనతను అధిగమించేలా చికిత్సలు అందించాలని సూచించారు. పిల్లలకు వేస్తున్న ఐరన్ సిరప్, విటమిన్–ఏ, టీకాలను షెడ్యూల్ ప్రకారం అందేలా చూడాలన్నారు. వీరఘట్టం పీహెచ్‌సీ వైద్యాధికారి జి.ప్రదీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఐఓ జగన్మోహనరావు

సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి

● వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

● 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమంపై పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, వేదికపై ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, తదితరులు

గరుగుబిల్లి: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వలంటీర్లు ప్రజలకు వివరించాలని పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు అన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్, ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు పాల్గొని ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమం అమలుపై పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మరికొద్ది నెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిలో ఎన్ని ఆర్థిక సంక్షోభాలు ఎదురైనప్పటికీ సంక్షేమ పథకాలను నిలుపుదల చేయకుండా కొనసాగించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం 2014లో 600పై చిలుకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కానీ మన జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా అమలు చేశారని, ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థతో ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు చేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేశారని, మెరుగైన విద్య, వైద్యం అందిస్తున్నారని అన్నారు. మళ్లీ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డే ఎందుకు సీఎంగా కావాలో ప్రజలకు సోదాహరణంగా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, గరుగుబిల్లి, దళాయివలస, రావుపల్లి గ్రామాల సర్పంచ్‌లు కె.ఇందుమతి, జి.నారాయణమ్మ, బి.మహేష్, ఉల్లిభద్ర ఎంపీటీసీ బి.గౌరమ్మ, నాయకులు జి.తేజేశ్వరరావు, టి.ఎల్లం నాయుడు, జి.శంకరరావు, బి.సురేష్‌కుమార్, బి.పకీరునాయుడు, డి.జోజి, ఎస్.జనార్దననాయుడు, వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

● డీఎస్పీ కృష్ణారావు

గుమ్మలక్ష్మీపురం: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పాలకొండ డీఎస్పీ కృష్ణారావు అన్నారు. మండలంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఏకలవ్య పాఠశాల వాతావరణం యూనివర్సిటీని తలపిస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగంచేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని సూచించారు. విద్యార్థులు వారి వద్ద ఉన్న స్మార్ట్‌ఫోన్లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఉంటే ఆపద సమయంలో పోలీసులు మీ వెంట ఉన్నట్టేనని అన్నారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై షణ్ముఖరావు, ప్రిన్సిపాల్ ఎస్.పెంటన్న, ఎంఈఓ బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ కృష్ణారావు

365 లీటర్ల సారా ధ్వంసం

ఎల్విన్‌పేట సర్కిల్ పరిధిలో పోలీసులు పట్టుకున్న 365 లీటర్ల సారాను మంగళవారం ఎల్విన్‌పేట సమీపంలోని ఖాళీస్థలంలో డీఎస్పీ కృష్ణారావు ధ్వంసం చేయించారు. సారా తయారీ, అమ్మకాలు చట్టరీత్యా నేరమని, పట్టుబడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం..

కురుపాం: మండలంలోని వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని ఎంపీపీ శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ గొర్లి సుజాత అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ఈ నెల 9 నుంచి చేపట్టనున్న 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. మొదటి విడతగా మండలంలోని 9 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామాల్లోని ప్రతీ ఇంటికి వెళ్లి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కురుపాం సర్పంచ్ గార్ల సుజాత, ఎంపీటీసీలు గౌడు సంతోషిరాణి, విద్యారాణి, వెలమల బంగారునాయుడు, వైస్ ఎంపీపీలు బిడ్డిక అన్నాజీరావు, రంగారావు, పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి నిమ్మల వెంకటరావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందిరాకుమారి, మండల కన్వీనర్ గౌరీశంకరరావు పాల్గొన్నారు.



కురుపాం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

'వై ఏపీ నీడ్ జగన్' విజయవంతం చేయాలి

గుమ్మలక్ష్మీపురం: 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి(వై ఏపీ నీడ్ జగన్)' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిద్దామని ఎంపీపీ కుంబురుక దీనమయ్య పిలుపునిచ్చారు. మండల పరిషత్‌లోని తన ఛాంబర్‌లో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. పారీ క్యాడర్ అంతా కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. జెడ్పీటీసీ మండంగి రాధిక, వైస్ ఎంపీపీలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల కన్వీనర్లు సామల మాధవరావు, తోయక గోపాల్ పాల్గొన్నారు.



గుమ్మలక్ష్మీపురం: 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమంపై దిశానిర్దేశం చేస్తున్న ఎంపీపీ దీనమయ్య

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పాలకొండ / కురుపాం

9951602844, 9010204441

Office mail : vzmadvt@gmail.com

క్లుప్తంగా

జీపీఎస్ తప్పనిసరి

గుమ్మలక్ష్మీపురం: కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యంను తరలించే వాహనాలకు జీపీఎస్ పరికరాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. వాహనానికి జీపీఎస్ పరికరం ఏర్పాటుకు సుమారు రూ.2500 ఖర్చవుతుందన్నారు. జీపీఎస్ లేకుండా ధాన్యం తరలిస్తూ పట్టుపడితే మొదటిసారి రూ.3 వేలు జరిమానా విధించనున్నట్లు చెప్పారు. వాహన యజమానులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

సవర భాషా వలంటీర్లకు శిక్షణ

గుమ్మలక్ష్మీపురం: స్థానిక వైటీసీలో సవర భాషా వలంటీర్లకు బుధవారం నుంచి రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్వతీపురం ఐటీడీఏ ఏఎంఓ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే గిరిజన గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు సవర భాష బోధించేందుకు వలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. వారు మరింత మెరుగ్గా బోధించేందుకు అవసరమైన శిక్షణ, మెటీరియర్‌ను అందజేయనున్నట్లు చెప్పారు.

పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన

గుమ్మలక్ష్మీపురం: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్ఫూర్తి సేవా సదన్ జిల్లా కోఆర్డినేటర్ ఎం.భీష్మ అన్నారు. మండలంలోని జర్నా పంచాయతీ ఉరిటి గ్రామంలోని విద్యార్థులు, యువతకు మంగళవారం పరిశుభ్రత, ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పెరటితోటల పెంపకంతో కుటుంబానికి కావాల్సిన పోషకాహారాలను సమకూర్చుకోవచ్చన్నారు. వివిధ రకాల కూరగాయల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు.

16న ఉపకరణాలకు ఎంపిక

సీతంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈనెల 16న విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ఉపకరణాల గుర్తింపు శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్ సైకిళ్లు, వీల్ చైర్లు, కృత్రిమ కాళ్లు, చంక కర్రలు, క్యాలిపర్స్, దృష్టిలోపం ఉన్నవారికి స్మార్ట్ చేతికర్ర, బ్రెయిలీ కిట్, స్మార్ట్ ఫోన్ వంటివి అందించనున్నట్లు చెప్పారు. శిబిరానికి వచ్చేవారు సదరం సర్టిఫికెట్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, 2 ఫొటోలు తీసుకుని రావాలని కోరారు.

రహదారి గోతులు పూడ్చివేత

భామిని: మండలంలోని ఏబీ రోడ్డులో ఏర్పడిన గోతులను తాత్కాలికంగా పూడ్చివేసే పనులను బత్తిలి పోలీసులు మంగళవారం చేపట్టారు. టిప్పర్లతో స్టోన్‌డస్ట్, గ్రావెల్‌ను తీసుకునివచ్చి తాలాడ కూడలి, అత్తికొత్తూరు, ఘనసర, బాలేరు తదితర గ్రామాల మధ్య రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో పోసి జేసీబీతో చదును చేయించారు. ఎస్సై యతిరాజుల అమ్మనరావు పనులను పర్యవేక్షించారు. పోలీసులను స్థానికులతో పాటు పలువురు ప్రయాణికులు అభినందించారు.

నేడు విద్యాసంస్థల బంద్

పాలకొండ రూరల్: విశాఖ స్టీల్‌ప్లాంట్ పరరక్షణకు, కడప స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోరుతూ ఈనెల 8న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డి.పండు పిలుపునిచ్చారు. పాలకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8తో విశాఖ ఉక్కు పోరాటానికి వెయ్యిరోజులు పూర్తి కావస్తుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలన్నారు. అనంతరం బంద్‌కు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు.

ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు

పాలకొండ రూరల్: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న డొంక త్రినాథులకు పాలకొండ ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జెడ్పీ సీఈఓ(శ్రీకాకుళం) కార్యాలయం నుంచి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న జె.ఉమామహేశ్వరి డెప్యుటేషన్‌పై భామిని ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. భామిని ఎంపీడీఓ జి.చంద్రరావుకు పార్వతీపురం మన్యం డుమా ఏపీడీగా బాధ్యతలు అప్పగించారు.

ఘనంగా సీవీరామన్ జయంతి

సీతంపేట: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సర్ సీవీ రామన్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం ఎ.లిల్లీరాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గతేడాది ఇదే రోజున పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఈ ల్యాబ్‌లో విద్యార్థులు స్మార్ట్ ఇరిగేషన్, ఆటోమేటిక్ డోర్ లాక్ సిస్టం వంటి ఎన్నో ప్రయోగాలు చేసి అబ్బుర పరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ అమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రీసర్వేకు సహకరించాలి

పాలకొండ రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూసర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు గ్రామస్తుల సహకారం అవసరమని తహసీల్దార్ పి.సోమేశ్వరరావు అన్నారు. మండలంలోని మంగళాపురం సచివాలయ పరిధిలో మంగళవారం భూసర్వే చేపట్టారు. రీసర్వేతో భూ సరిహద్దు, రికార్డు సమస్యలు పక్కాగా సమసిపోతాయన్నారు.